మా భూములను రీసర్వే చేయండి



పంజగుట్ట: పైసా పైసా కూడబెట్టుకొని కొనుక్కున్న స్థలంలో నిర్మాణాలు కూల్చివెయ్యడమే కాకుండా, తమను కబ్జాదారులని అనడం బాధాకరమని నేషనల్‌ ఇనిస్టిట్యూట్‌ ఆఫ్‌ స్మాల్‌ ఇండస్ట్రీస్‌ ఎక్స్‌టెన్షన్‌ ట్రైనింగ్‌ యూనిట్‌ (సిట్‌) ఎంప్లాయిస్‌ కో ఆపరేటివ్‌ హౌసింగ్‌ సొసైటీ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. కూకట్‌పల్లి, అల్లాపూర్‌లో ఉన్న సున్నం చెరువుకు శేరిలింగంపల్లి మండల్‌లో ఉన్న తమ స్థలాలకు లింక్‌ పెట్టి ఎఫ్‌టీఎల్‌ పరిధిలో ఉన్నాయని ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సొసైటీ ప్రతినిధి, రిటైర్డ్‌ ఐఏఎస్‌ చుక్కా కొండయ్య, అధ్యక్షుడు సదానందం, బి.ఎస్‌.ఎన్‌.రాజులు మాట్లాడుతూ 1982లో ఉద్యోగస్తులం అందరం కలిసి ఆవుల సాంబశివరావు వద్ద 24 ఎకరాల స్థలం కొనుగోలు చేసి హెచ్‌ఎండీఏ అనుమతితో లేఔట్‌ చేసి 236 ప్లాట్లు చేశామని తెలిపారు. కాగా 2013–14లో జల మండలి అధికారి పాత సర్వేని మార్చి కొత్త సర్వే చేసి తమ స్థలాలు ఎఫ్‌టీఎల్‌ పరిధిలో ఉన్నాయని ఎఫ్‌టీఎల్‌ బౌండరీలు మార్చారని తెలిపారు. తాము జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ అధికారులను ఎన్నోసార్లు కలిసి తమ స్థలాలు ఎఫ్‌టీఎల్‌ పరిధిలోకి రావని, రీ సర్వే చెయ్యాలని చెప్పినా పట్టించుకోలేదన్నారు. గత ఆదివారం ఒక్కసారిగా హైడ్రా అధికారులు వచ్చి 10 షెడ్‌లు, రెండు భవనాలు, కొన్ని నిర్మాణాలు కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రీసర్వే చేసి తమకు న్యాయం చెయ్యాలని వారు విజ్ఞప్తి చేశారు.

22, 23 తేదీల్లో ఆటో, క్యాబ్‌ డ్రైవర్స్‌ మహాసభలు

కాచిగూడ: తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్‌, ప్రైవేట్‌ మోటార్‌ డ్రైవర్స్‌ అండ్‌ వర్కర్స్‌ యూనియన్‌ (ఏఐటీయూసీ) 3వ రాష్ట్ర మహా సభలను ఈ నెల 22, 23 తేదీల్లో కొత్తగూడెం పట్టణంలో నిర్వహిస్తున్నట్లు యూనియన్‌ ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం తెలిపారు. గురువారం హిమాయత్‌నగర్‌లోని ఏఐటీయూసీ కార్యాలయంలో రాష్ట్ర మహాసభలకు సబంధించి పోస్టర్‌ను ఆయన సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీఎస్‌ బోస్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి యాదవ్‌, ఎస్‌.అశోక్‌, ఎం.కృష్ణయ్య, బి.కృష్ణమూర్తి, శ్రీనివాస్‌, యాదయ్య, గౌస్‌ తదితరులు పాల్గొన్నారు.

లింక్‌ ఓపెన్‌ చేసి రూ. 46,500 పోగొట్టుకున్నాడు

ఎస్‌బీఐ పాయింట్స్‌ పేరుతో మోసం

వెంగళరావునగర్: ఎస్‌బీఐ పాయింట్స్‌ పేరుతో ఆన్‌లైన్‌లో నగదు కొట్టేసిన సంఘటన మధురానగర్‌ పీఎస్‌ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... కేరళ ప్రాంతానికి చెందిన మహ్మద్‌ ఆలీ రెజాయి స్థానికంగా ప్రైవేట్‌ ఉద్యోగం చేసుకుంటూ యూసుఫ్‌గూడలో నివసిస్తున్నాడు. ఈనెల 9వ తేదీన ఎస్‌బీఐ నుంచి రూ. 9451 పాయింట్స్‌ వచ్చాయని వాటిని క్యాష్‌ చేసుకోవడానికి లింగ్‌ ఓపెన్‌ చేయాలని మెసేజ్‌ వచ్చింది. వెంటనే ఆలీ ఆ లింక్‌ను ఓపెన్‌ చేయగా అతని ఖాతాలో నుంచి రూ. 46,500 డెబిట్‌ అయ్యాయి. దీంతో బాధితుడు సైబరాబాద్‌ పోలీసులకు తెలియజేసి అనంతరం మధురానగర్‌ పీఎస్‌లో ఫిర్యాదు చేయగా కేసును

వెల్లివిరుస్తున్న ఆధ్యాత్మికత

మండపాల వద్ద 'కళా' కాలక్షేపం

- కళాకారులకు ఊతమిస్తున్న నిర్వాహకులు
- హరికథ, బుర్రకథలతో రాత్రంతా జాగరణ
- గణేశుని సన్నిధిలో ఉత్సవ వాతావరణం



కోలాటాలు చేస్తున్న యువతులు



సంగీత నీరాజనం చేస్తున్న ప్రముఖ సంగీత విద్వాంసులు తారక రామారావు..

బంజారాహిల్స్: వినాయక మండపాల వద్ద ఆధ్యాత్మికత వెల్లివిరుస్తోంది. కేవలం పూజలు, ప్రసాద వితరణలతోనే సరిపెట్టకుండా ఈసారి పలువురు గణేష్‌ ఉత్సవ కమిటీ నిర్వాహకులు కళా కాలక్షేపానికి పెద్దపీట వేస్తున్నారు. మండపాల వద్ద ప్రముఖ కళాకారులు తమ గానామృతంతో భక్తులను ఉర్రూతలూగిస్తున్నారు. మరికొన్ని చోట్ల హరికథా కాలక్షేపం భక్తులను పరవశింపజేస్తుంది. గతంలో వినాయక మండపాలు అనగానే కేవలం పూజారులు వచ్చి పూజలు నిర్వహించి ప్రసాద వితరణ చేసి వెళ్లిపోయేవారు. మరికొన్ని చోట్ల అన్నప్రసాద పంపిణీ జరిగేది. ఈ సారి ఇందుకు భిన్నంగా హరికథ, బుర్రకథ, సంగీత వాయిద్యం, భక్తి గీతాలాపన, కోలాటాలు సరికొత్త సందడిని తెచ్చిపెట్టాయి. తిరుమల అపార్ట్‌మెంట్స్‌ గణేష్‌ ఉత్సవ కమిటీ ప్రతిరోజూ ప్రముఖ కళాకారులతో కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోతున్నారు. ప్రముఖ సంగీత విద్వాంసుడు, సంగీత దర్శకుడు తారక రామారావు తన శిష్యబృందంచే కలిసి నిర్వహించిన సంగీత నీరాజనం భక్తులందరినీ భక్తి పారవశ్యంలో ముంచెత్తింది. తన గానామృతంతో ఆయన భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. ప్రముఖ హరికథా కళాకారిణి దివ్యసాయి శివ పర్యటన కథతో హరికథా గానాన్ని అద్భుతంగా వినిపించారు. మరికొన్ని చోట్ల కోలాటాలు సందడిగా సాగుతున్నాయి. కాలనీలు, అపార్ట్‌మెంట్లలో రాత్రంతా ఆధ్యాత్మిక సందడి నెలకొంటోంది. పిల్లలు, పెద్దలు అంతా మండపాల వద్ద కళాకారుల గానామృతాలను ఆస్వాదిస్తున్నారు. పెద్ద ఎత్తున పిల్లలు, పెద్దలు మండపాల వద్దకు చేరుకుంటున్నారు. వీటికి తోడు ప్రత్యేక పూజాదికాలు, ప్రసాద వితరణలు అపార్ట్‌మెంట్‌ వాసుల మధ్య ఐకమత్యాన్ని పెంచుతున్నాయి. స్నేహం, ఐకమత్యం, మండపాల వద్ద స్పష్టం కనబడుతుంది. దాదాపు అన్ని అపార్ట్‌మెంట్లలో ఇదే సందడి కనిపిస్తున్నది.

జూబ్లీహిల్స్‌ పబ్లిక్‌ స్కూల్‌కు అవార్డు



అవార్డు అందుకుంటున్న స్కూల్‌ డైరెక్టర్‌ వరలక్ష్మి

ఫిలింనగర్: జూబ్లీహిల్స్‌ పబ్లిక్‌ స్కూల్‌కు మరోసారి ప్రతిష్టాత్మకమైన సీఫోర్‌ స్కూల్‌ ఎక్స్‌లెన్స్‌ అవార్డు వరించింది. ఈ నెల 11న న్యూఢిల్లీలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో సీఫోర్‌ సంస్థ వ్యవస్థాపకులు ప్రేంచంద్‌ చేతుల మీదుగా స్కూల్‌ డైరెక్టర్‌ వరలక్ష్మి ఈ అవార్డును అందుకున్నారు. భారతదేశ కో–ఎడ్యుకేషన్‌ పాఠశాలల్లో జూబ్లీహిల్స్‌ పబ్లిక్‌ స్కూల్‌ ఒకటిగా ఎంపిక కావడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ ఎక్స్‌లెన్స్‌ అవార్డు పాఠశాల మేనేజ్‌మెంట్‌, ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషి, అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు.

మినిస్టీరియల్‌ కమిటీ చైర్మన్‌ను కలిసిన బుర్హానుద్దీన్‌



బంజారాహిల్స్: కాంగ్రెస్‌ అధిష్టానం నియమించిన మినిస్టీరియల్‌ కమిటీ చైర్మన్‌ జి. పరమేశ్వరను హైదరాబాద్‌ ఫిలింనగర్‌కు చెందిన సీనియర్‌ కాంగ్రెస్‌ మైనార్టీ నేత సయ్యద్‌ బుర్హానుద్దీన్‌ కలిసి అభినందించారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో జరిగిన స్కాములపై విచారణ చేపట్టాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో కాంగ్రెస్‌ పార్టీ పరిస్థితిపై చర్చించారు. రాహుల్‌గాంధీ ప్రధాని కావడమే లక్ష్యంగా మైనార్టీలంతా ఇప్పటి నుంచే ఐకమత్యంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా సూచించారు.

సర్వమత ప్రార్థనలతో పార్టీ కార్యాలయం ప్రారంభం

రహమత్‌నగర్ (బోరబండ): జీహెచ్‌ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్‌, బోరబండ కార్పొరేటర్‌ బాబా ఫసియుద్దీన్‌ మరోసారి మత సామరస్యాన్ని చాటుకున్నారు. బోరబండ సైట్‌–2లో గురువారం డివిజన్‌ కాంగ్రెస్‌ పార్టీ కార్యాలయాన్ని ఆయన తల్లి రజీయా సుల్తానా, సతీమణి నగర కాంగ్రెస్‌ మహిళా నాయకురాలు హబీబా సుల్తానాతో ప్రారంభించారు. అయితే ఈ కార్యక్రమంలో ఇస్లాం పండితులు హఫీజ్‌ మోయినుద్దీన్‌, పూజారి కేశవ చార్యులు, పాస్టర్‌ హెర్బర్ట్‌లు పాల్గొన్ని సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. బాబా ఫసియుద్దీన్‌ చాటుకున్న మత సామరస్యాన్ని డివిజన్‌ వాసులు ప్రశంసించారు. డివిజన్‌ కాంగ్రెస్‌ నాయకులు నరసింహ, మహేష్‌కుమార్‌గౌడ్‌,మహిళా కాంగ్రెస్‌ నాయకురాలు, బస్తీ నాయకురాలు పాల్గొన్నారు.

నాలుగేళ్ల చిన్నారితో అసభ్య ప్రవర్తన

బంజారాహిల్స్: నాలుగేళ్ల చిన్నారితో ఓ యువకుడు అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటన జూబ్లీహిల్స్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... వెంకటగిరి ప్రాంతంలో నివసించే పశ్చిమబెంగాల్‌ రాష్ట్రానికి చెందిన సాహెబ్‌సేన్‌ (21) సమీపంలో నివసించే నాలుగేళ్ల చిన్నారిని తనతో పాటు తీసుకువెళ్లి అసభ్యకరంగా ప్రవర్తించాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు డయల్‌ 100కు ఫోన్‌ చేసి సమాచారం అందించడంతో జూబ్లీహిల్స్‌ పోలీసులు అక్కడికి చేరుకున్నారు. చిన్నారి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సాహెబ్‌సేన్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. సాహెబ్‌సేన్‌ ఒక హోటల్‌లో వెయిటర్‌గా పనిచేస్తున్నట్లు గుర్తించారు.

విద్యార్థులకు పరీక్షలు



కంటి, దంత పరీక్షలు చేయించుకుంటున్న సంస్కార్‌ విద్యార్థులు

శ్రీనగర్‌కాలనీ: విద్యార్థులు ఎప్పటికప్పుడు దంత, కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని, మొదట్లోనే సమస్యను గుర్తిస్తే త్వరగా పరిష్కరించవచ్చన్నారు. గురువారం ఎర్రగడ్డ సంస్కార్‌ ది లైఫ్‌ స్కూల్‌లో చిన్నారులకు దంత, కంటి పరీక్షలను నిర్వహించి తగు మందులు, సలహాలు సూచనలను డాక్టర్లు వివరించారు. సెల్‌ఫోన్లు, టీవీలను ఎక్కువగా చూడకూడదని, దంత సమస్యలను తెచ్చే చాకోలేట్స్‌, ఐస్‌క్రీమ్స్‌, జంక్‌ఫుడ్‌లను తినరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్‌ సీఈఓ మోహనవంశీ, డైరెక్టర్‌ మధుమతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న మహాగణపతి 'చిత్రం'

ఖైరతాబాద్‌ మహాగణపతి సమక్షంలో గురువారం సాయంత్రం ఆర్టిస్టు లావణ్య 70 అడుగుల మహాగణపతి ప్రతి రూపాన్ని పెయింటింగ్‌ వేసింది. ఎంతో అద్భుతంగా లైవ్‌లో రూపుదిద్దిన మహాగణపతి రూపం పలువురిని ఆకట్టుకుంది. – ఖైరతాబాద్‌



ఉచిత వైద్య శిబిరం

వెంకటేశ్వరనగర్: మాసబ్‌ట్యాంక్‌కు చెందిన బర్తింగ్‌ ట్రీ ఫర్టిలైటీ ఆధ్వర్యంలో వెంకటేశ్వరనగర్‌ కాలనీ అంగన్‌వాడీ సెంటర్‌లో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్‌ జాగృతిరావు హాజరై గర్భిణులకు పరీక్షలు నిర్వహించి వారికి తగిన సూచనలు చేశారు. స్త్రీ సంబంధిత వ్యాధుల గురించి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది లక్ష్మి, సరోజిని పాల్గొన్నారు.

15న పీజేఆర్‌ ఎస్పీఆర్‌హిల్స్‌ విస్తృతస్థాయి సమావేశం

రహమత్‌నగర్: (బోరబండ): పీజేఆర్‌ ఎస్పీఆర్‌ హిల్స్‌ ఉమ్మడి బస్తీల సంక్షేమ సంఘం విస్తృత స్థాయి సమావేశం ఆదివారం ఉదయం 10 గంటలకు ఎస్పీఆర్‌హిల్స్‌ పీజేఆర్‌ ఆలయ ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగిందని సంఘం అధ్యక్షుడు వేముల యాదయ్య తెలిపారు. సైట్‌–3 వైకుంఠధామం సమస్యలపై వస్తున్న ఆరోపణలు చర్చిందేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో హిందువులు, క్రైస్తవులు వివిధ పార్టీలకు చెందిన నాయకులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

14, 15న జేవీవీ రాష్ట్ర మహాసభలు

పంజగుట్ట: జన విజ్ఞాన వేదిక తెలంగాణ 5వ రాష్ట్ర మహాసభలు ఈ నెల 14, 15వ తేదీల్లో మేడ్చల్‌ జిల్లా, కాప్రా, అణుపురం కమ్యూనిటీ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు జేవీవీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్‌ కోయ వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మహాసభల కరపత్రాన్ని కోశాధికారి రావుల వరప్రసాద్‌, కార్యదర్శి రాజాతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1988లో ప్రారంభమైన జెవివి దేశం పురోగతికి సైన్స్‌ ఎంతో ఉపయోగపడుతుందని ప్రచారం చేయడంతోపాటు మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేశామని తెలిపారు. 14వ తేదీన విద్యావిధానం, వక్రీకరణలు, ఎలా సరిచెయ్యాలి అనే అంశంపై ప్రముఖ సామాజిక విశ్లేషకులు ప్రొఫెసర్‌ హరగోపాల్‌ ప్రసంగిస్తారని, ప్రగతికి తొలిమెట్టు ప్రశ్న అనే అంశంపై సీనియర్‌ సంపాదకులు కె. శ్రీనివాస్‌ ప్రసంగిస్తారని తెలిపారు. ప్రజారోగ్యం ప్రభుత్వాల బాధ్యత అనే అంశంపై ప్రొఫెసర్‌ పురేంద్రప్రసాద్‌, పర్యావరణం అభివృద్ధి అనే అంశంపై డాక్టర్‌ లుబ్నా సార్వత్‌లు ప్రసంగిస్తారని తెలిపారు. 15వ తేదీన ముగింపు రోజు ప్రజా సైన్స్‌ ఉద్యమ దశ – దిశ అనే అంశంపై మాజీ ఎమ్మెల్సీ, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్‌ కె. నాగేశ్వర్‌రావు ప్రసంగిస్తారని తెలిపారు.

మహాగణపతిని దర్శించుకున్న దానం దంపతులు



ఖైరతాబాద్: ఖైరతాబాద్‌ మహాగణపతిని గురువారం ఖైరతాబాద్‌ గణేష్‌ ఉత్సవ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్యే దానం నాగేందర్‌ సతీసమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. జబర్దస్త్‌ నటులు గడ్డం నవీన్‌, తేజలతో పాటు మాజీ క్రికెటర్‌ వెంకటేష్‌ ప్రసాద్‌లు మహాగణపతిని దర్శించుకున్నారు.



మాజీ క్రికెటర్‌ వెంకటేష్‌ ప్రసాద్‌

గౌడలు తరలిరావాలి

ఖైరతాబాద్ : గౌడ సామాజిక వర్గానికి చెందిన మహేష్‌ కుమార్‌గౌడ్‌కు టీపీసీసీ అధ్యక్ష బాధ్యతను అప్పగించడం అభినందనీయమని తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు పల్లె లక్ష్మణ్‌ గౌడ్‌ అన్నారు. గురువారం సాయంత్రం నెక్లెస్‌రోడ్డులోని నీరా కేఫ్‌ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 15న జరిగే టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్‌ గౌడ్‌ ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాల నుంచి బీసీ, గౌడ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి గుండ్ల ప్రకాష్‌గౌడ్‌, ఉపాధ్యక్షులు ధనుంజయ్‌గౌడ్‌, వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ వెంకటనారాయణ గౌడ్‌, గట్టు రమేష్‌ గౌడ్‌, గ్రేటర్‌ హైదరాబాద్‌ అధ్యక్షులు దేవేందర్‌ గౌడ్‌ తదితరులు పాల్గొన్నారు.

నిరంజన్‌కు అభినందనలు



బంజారాహిల్స్: రాష్ట్ర ప్రభుత్వం బీసీ కమిషన్‌ను ఏర్పాటు చేయడం పట్ల డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ సార్వత్రిక విశ్వవిద్యాలయం బ్యాక్‌వర్డ్‌ క్లాస్‌ ఎంప్లాయిస్‌ అసోసియేషన్‌ హర్షం వ్యక్తం చేస్తూ కమిషన్‌ చైర్మన్‌ నిరంజన్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. నిరంజన్‌ను కలిసిన వారిలో ఓయూ జేఏసీ నాయకులు బాలలక్ష్మి, తిరుమలగిరి సురేందర్‌, అసోసియేషన్‌ అధ్యక్షు లు మహేశ్వర్‌గౌడ్‌, ముఖ్య కార్యదర్శి కిషోర్‌బాబు ఉన్నారు.

కొనసాగుతున్న నవరాత్రోత్సవాలు

అశేష పూజలందుకుంటున్న గణనాథులు



చందనం అలంకారంలో శ్రీ విజయగణపతి



వెంకటేశ్వరనగర్‌లో ..



ఎన్టీటీనగర్‌లో..



మాగంటి కాలనీలో..



'సాక్షి'లో వీడియో జర్నలిస్టులు ఏర్పాటు చేసిన గణపతి..

గణపతి నవరాత్రి ఉత్సవాలు వాడవాడలా వేడుకగా జరుగుతున్నాయి. ఆరో రోజు గురువారం ఆయా మండలపాల వద్ద నిర్వాహకులు ప్రసాద వితరణ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. బంజారాహిల్స్‌ రోడ్‌ నెం. 13 విఘ్నేశ్వర యూత్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని మేయర్‌ గద్వాల్‌ విజయలక్ష్మి ప్రారంభించగా, ప్రతాప్‌నగర్‌లో సాయినాథ్‌ యూత్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని టీపీసీసీ కార్యదర్శి పి.విజయారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అదేవిధంగా కేన్సర్‌ ఆస్పత్రి ఆవరణలో ఉన్న శ్రీ విజయ గణపతి చందనం అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. బీఆర్‌ఎస్‌ సీనియర్‌ నేత దాసోజు శ్రవణ్‌ ఎమ్మెల్యే కాలనీలో శ్రీ రేణుకా ఎల్లమ్మ యూత్‌ అసోసియేషన్‌ ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా కొన్ని చోట్ల గణనాథులను భారీ ఊరేగింపుల నడుమ నిమజ్జనాలకు తరలించారు. – బంజారాహిల్స్‌



ఎమ్మెల్యే కాలనీలో..



హిమాయత్‌నగర్‌లో..



'సాక్షి' కార్యాలయంలో విశేష పూజలందుకున్న అనంతరం గణనాథుడిని గురువారం ట్యాంక్‌బండ్‌ వద్ద నిమజ్జనం చేస్తున్న కార్యాలయ సిబ్బంది





పూజల్లో కార్పొరేటర్‌ జి.మహాలక్ష్మి రామన్‌ గౌడ్‌

రేషన్‌ డీలర్లకు గౌరవవేతనం ఇవ్వాలి



వినతిపత్రం ఇస్తున్న రేషన్‌ డీలర్ల సంఘం అధ్యక్షుడు రమేష్‌ బాబు

పంజగుట్ట: తెలంగాణలోని రేషన్‌ డీలర్లకు ప్రతీ నెల రూ. 5వేల గౌరవవేతనం ఇవ్వాలని, కమీషన్లు పెంచే ప్రతిపాదనలు తీసుకురావాలని తెలంగాణ రాష్ట్ర రేషన్‌ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేష్‌బాబు కోరారు. ఈ మేరకు గురువారం ఎర్రమంజిల్‌లోని పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో కమిషనర్‌ డీ.సీ. చౌహాన్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రమేష్‌ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించినట్లు రేషన్‌ షాపుల్లో జనవరి 2025 నుంచి సన్నబియ్యం ఇవ్వనున్నట్లు కేబినెట్‌ నిర్ణయించడం హర్షణీయమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్‌ పార్టీ మేనిఫేస్టోలో డీలర్లకు గౌరవవేతనం రూ.5వేలు, కమిషన్లు కూడా పెంచుతామని ప్రకటించారని గుర్తు చేశారు. కాంగ్రెస్‌ ప్రభుత్వ ఏర్పాటులో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతో కృషి చేసిన రేషన్‌ డీలర్ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రెడ్డిమల్ల హన్మాండ్లు, వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ పులిమామిడి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు భానుచందర్‌ తదితరులు పాల్గొన్నారు.

ఏచూరి మృతికి సంతాపం

రహమత్‌నగర్ (బోరబండ): సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పార్టీకి తీరని లోటని సీపీఎం నాయకులు వాపోయారు. గురువారం సీపీఎం నాయకులు శేషగిరిరావు, రాపర్తి అశోక్‌, స్వామిలు మాట్లాడుతూ జీవితకాలం కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కట్టుబడి దేశస్థాయిలో తన గళం వినిపించిన ఏచూరి మృతి బాధాకరమన్నారు.